# కుక్క - గాడిద

అనగనగా ఒక ఊర్లో ఒక చాకలి వాడు ఉండేవాడు. ఆ చాకలి వాడికి, ఒక గాడిద, ఒక కుక్క ఉండేవి. సరే ఒక రోజు మన చాకలి వాడు బాగా పని చేసి వచ్చి గుఱ్ఱు పెట్టి నిద్ర పోతుండగా, ఒక దొంగ వాడు వచ్చాడు. కాని మన కుక్క గారు వాడిని చూసి మొరగలేదు. అది చూసి గాడిద " దొంగ వాడు వచ్చాడు, మరి నీ పని మొరగటం కదా, ఎందుకు అలా మొరగకుండా కూర్చున్నావు" అని అడిగింది. అప్పుడు ఆ కుక్క " నేను ఎంత పని చేసినా మన యజమాని నాకు కనీసం మంచి ఆహారం కూడా ఇవ్వట్లేదు. అలాంటి వాడికి ఇలానే కావాలి" అని పడుకుంది.

అప్పుడు గాడిదకి కోపం వచ్చి కుక్కని " ఓరి కృతఘ్నుడా, పాపిష్టి వాడివి నువ్వు, సరే నువ్వు చెయ్యకపోతే నీ పని నేను చేస్తాను" అని గట్టిగా ఓండ్ర పెట్టటం మొదలు పెట్టింది. ఆ అరుపులు వినలేక మన చాకలి వాడు లేచి , ఒక చింత బరికె తీసుకుని వచ్చి గాడిదని చావ బాదాడు.

## మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?

**ఇతరులు చెయ్యవలసిన పని మన నెత్తి మీదకి ఎప్పుడూ పెట్టుకోకూడదు. ఎవరి పని వాళ్ళు చెయ్యవలసినదే అని.**

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kathalu, Telugu lo china pillala kosam neeti kathalu, telugu short stories, kukka gadida katha.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com